## క్లుప్తంగా

### పోలింగ్ బూత్‌ల పరిశీలన



మాక్లూర్: మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను ఎన్నికల పరిశీలకురాలు అలైస్ వాజర్ గురువారం పరిశీలించారు. కేంద్రాల్లోతాగు నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యాలపై అధికారులు, సిబ్బందితో చర్చించారు. ఆమె వెంట మండల స్థాయి ఎన్నికల అధికారి మహ్మద్ షబ్బీర్‌అలీ, సిబ్బంది ఉన్నారు.

### సంఘాల పనితీరుపై సమీక్ష



మాక్లూర్: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మహిళా సంఘాల పనితీరుపై డీపీఎం సాయిలు, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్ మహిళా సంఘాల ప్రతినిధులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫాం కుట్టే కాంట్రాక్టును మహిళా సంఘాలకే ప్రభుత్వం ఇచ్చిందని సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పొదుపు సంఘాలను సక్రమంగా నిర్వహించుకుంటూ ఆర్థికంగా బలపడాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఏపీఎం అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ ముబీన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024–25 విద్యా సంవత్సరానికి గాను ఎంపీసీ, బైపీసీ ఇంగ్లిష్ మీడియం కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మైనార్టీలకు 60 సీట్లు, బీసీలకు 10, ఎస్సీలకు నాలుగు, ఎస్టీలకు నాలుగు, ఓసీలకు రెండు సీట్లు ఉన్నాయని వివరించారు. అర్హులైన విద్యార్థులు ఈ నెలాఖారులోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9154365020 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

### ఘనంగా రాణాప్రతాప్ జయంతి



బోధన్‌టౌన్: రాజస్థాన్ మహారాజ్ మహారాణ ప్రతాప్ జయంతిని మహారాణ క్షత్రియ సంఘం సభ్యులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆటోనగర్ కాలనీలోని నిరుపేదలకు అల్పాహారం వితరణ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దౌతల్ సింగ్, రాజబాబు, గోపి, విజయ్ సింగ్, రంజిత్, పద్మాసింగ్, విజయ్‌సింగ్, మదన్‌సింగ్, అక్షయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు



వర్ని: పార్లమెంట్ ఎన్నికలు ఈనెల 13న జరగనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను అధికారులు ముమ్మరం చేశారు. మండలంలోని సత్యనారాయణపురం బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మండల, గ్రామ పంచాయతీ అధికారులు ఏర్పాట్లను గురువారం పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లడానికి సరైన దారి లేకపోవడంతో జేసీబీల సహాయంతో దారిని ఏర్పాటు చేశారు. ఎన్నికల దృష్ట్యా తాత్కాలికంగా రోడ్డుని ఏర్పాటు చేశారు.

### ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలి



రెంజల్: మండలంలోని సాటాపూర్‌లో ఉన్న పోలింగ్‌బూత్‌లను అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ గురువారం సందర్శించారు. ప్రభుత్వ పాఠశాల, జీపీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే బూత్‌లను పరిశీలించిన ఆయన స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం ఎంత వరకు పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీవో గౌస్, కార్యదర్శి మహబూబ్ అలీ ఉన్నారు.

# రోడ్లు వేశారు.. బ్రిడ్జి మరిచారు

- ఎనిమిదేళ్లుగా పనులకు లభించని మోక్షం
- రోడ్డు ప్రమాదాల్లో ఇప్పటి వరకు 8 మంది మృతి



విజయనగరం వద్ద ఇరుకుగా ఉన్న కల్వర్టు



రైతుఫారం వద్ద ఇరుకుగా ఉన్న కల్వర్టు

నందిపేట్: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఇరుకు వంతెనలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. అధికారుల పర్యవేక్షణ కరవుతో ఎనిమిదేళ్ల క్రితం చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు ఇంకా పూర్తి కావడం లేదు. ఫలితంగా పలువురు వాహనదారుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. మండల కేంద్రం నుంచి మాదాపూర్ వరకు రోడ్డు వెడల్పు పనుల కోసం 2017లో గత ప్రభుత్వం రూ. 15 కోట్ల నిధులను మంజూరు చేసింది. అలాగే రోడ్డు భద్రత కింద 7 బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 3 కోట్లు అదనంగా మంజూరు చేసింది. రోడ్డు వెడల్పు పనులు పూర్తయినా బ్రిడ్జి నిర్మాణ పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు.

**ఇప్పటి వరకు 8 మంది మృతి**

మండలంలోని రైతుఫారం, విజయనగరం, పలుగుట్ట ప్రాంతాల్లో నిర్మించాల్సిన బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాల్లో 8 మంది మృతి చెందారు. పలువురు అంగవైకల్యానికి గురయ్యారు. పాత బ్రిడ్జిలు శిథిలావస్థకు చేరి కనపడకుండా పోవడంతో వాహనదారులు బ్రిడ్జిలకు ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు.

రాత్రివేళల్లో ఎదురుగా వస్తున్న వాహనాల లైటింగ్‌తో శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిలు కనబడడం లేదు. ఒకవైపు నుంచి భారీ వాహనాలు వస్తుంటే మరో వైపు వాహనాలు దాటడం కష్టంగా మారుతోంది. వాహనాలు ఏమాత్రం అదుపుతప్పినా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వంతెన ఇరుకుగా ఉన్నట్లు దూరప్రాంతాల వారికి, రాత్రిపూట కొత్తగా వచ్చే వారికి తెలియకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇలా ప్రమాదాలు జరిగి వాహనదారుల ప్రాణాలు పోతున్నా సంబంధిత అధికారులు మాత్రం చర్యలు చేపట్టడం లేదు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించి వాహనదారుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

**కొత్త ఎస్టిమేషన్ పంపించాం**

గతంలో సాంక్షన్ అయిన బ్రిడ్జి నిర్మాణ పనులు చేసే కాంట్రాక్టర్ పట్టించుకోలేదు. దీంతో అతనిపై శాఖ పరమైన చర్యలు చేపట్టాం. పాత ఎస్టిమేషన్ ధరల ప్రకారం పనులు చేపట్టేందుకు ఎవరు ముందుకు రావడం లేదు. నాలుగు బ్రిడ్జిల నిర్మాణాలకు రూ. 1.65 కోట్లతో కొత్తగా ఎస్టిమేషన్ వేసి సాంక్షన్ కోసం పంపించాం. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే పనులు చేపడుతాం.

– నాందేవ్, ఆర్మూర్ డీఈఈ

# ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి




మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్

బోధన్: ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేసితీరుతామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా గురువారం రాత్రి పట్టణ కేంద్రంలోని హెడ్ పోస్టాఫీస్, ఉద్మీర్ గల్లీలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే మాట్లాడారు. రూ. 2 లక్షల పంట రుణమాఫీని ఆగస్టు 15వరకు అమలు చేస్తామని తెలిపారు. బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని, దాంతో ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్‌రెడ్డి, నాయకులు కర్నె హన్మంత్‌రావు పాల్గొన్నారు.

రుద్రూర్: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్ అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలో గురువారం రాత్రి కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, తాహెర్‌బిన్‌హందాన్, గిరిజా షెట్కార్, ఏనుగు రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్, అరుణ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మానాలలో మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి



అచన్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

- కాంగ్రెస్ నాయకుల ప్రచారం

కమ్మర్‌పల్లి/ బోధన్‌టౌన్/ ఆర్మూర్‌టౌన్/ ఆర్మూర్/ వేల్పూర్: కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని మానాల, దేగావత్ తండా, వీరుని తండా, పలు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొన్ని రోజుల్లోనే అనేక పథకాలు అమలు చేసిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. బోధన్ పట్టణంలోని 1వ వార్డు అచన్‌పల్లిలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆర్మూర్ మండలంలోని మిర్దాపల్లిలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. న్యాయవాద వృత్తిలో పేదలకు సేవలందించిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నిజామాబాద్ పార్లమెంటరీ లీగల్ సెల్ కోఆర్డినేటర్ గుంటి జగదీశ్వర్ కోరారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ కులాలు, మతాల పేరుతో రాజకీయం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.




ఆర్మూర్‌లో మాట్లాడుతున్న జగదీశ్వర్

## కరపత్రాల ఆవిష్కరణ

రెంజల్: దేశ ప్రజలను, రైతులు, కార్మికులను మోసం చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని గురువారం రెంజల్ మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథ మాస్‌లైన్ జాతీయ కమిటీ పిలుపు మేరకు మండల కమిటీ నాయకులు ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పార్వతి రాజేశ్వర్, ఒడ్డెన్న, నసీర్, పుట్టి నాగన్న, పోశెట్టి, గోపాల్, గంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## యువత, రైతుల సమస్యలు పరిష్కరిస్తా



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో నిరుద్యోగ యువత, రైతుల సమస్యలను పరిష్కరించేందుకే తాను పోటీలో ఉన్నట్లు స్వతంత్ర్య అభ్యర్థి గంట చరితరావు అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిజామాబాద్‌ను అభివృద్ధి చేయడంలో ఇక్కడి పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఇందూర్ జిల్లా ప్రజలు మంచి ఆలోచనతో ఓటు వేసి తనను గెలిపిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలు కంప్యూటర్ గుర్తుకు ఓటేయాలని కోరారు.

## కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న సాయిలు



పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న సునీల్‌రెడ్డి

రుద్రూర్/ వేల్పూర్/ రెంజల్/ డొంకేశ్వర్: రుద్రూర్ మండల బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ కేవీడీ సాయిలు కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరారు. ఆయనకు మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తోట అరుణ్ కుమార్, దువ్వ రవికుమార్, లాల్ మహమ్మద్, సుదర్శన్ గౌడ్, సయ్యద్ ముల్తానీ, ఇమ్రాన్ ఖాద్రి, పార్వతీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. వేల్పూర్ మండలం లక్కోరా గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఆయన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో చిన్న స్వామి, జయరాజ్, ప్రేమ్ రాజ్, అక్షయ్, అభి, చందు, ప్రభాస్, చరణ్, ద్వారకేశ్, గంగారెడ్డి, హరీశ్, దిన్ను తదితరులు ఉన్నారు. రెంజల్ మండలంలోని రెంజల్, బోర్గాం, నీలా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తన నివాసంలో కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో రెంజల్ విండో ఇన్‌చార్జి చైర్మన్ మొయినొద్దీన్, బోర్గాం మాజీ సర్పంచ్ రమేశ్, నాయకులు షబ్బీర్, సమీ, విండో డైరెక్టర్, ఆయా గ్రామాలకు చెందిన 50 మంది ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొబిన్‌ఖాన్, నాగభూషణంరెడ్డి, ధనుంజయ్, గంగాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. డొంకేశ్వర్ మండలంలోని దత్తాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో మాజీ సర్పంచ్ జంగల్ల నాగరాజు, కండెల రాకేశ్, బాజన్న, రాజన్న, మాడబోయి ముత్తెన్న ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశరం భూమేశ్ రెడ్డి, లిఫ్ట్ చైర్మన్ బొర్రన్న, శ్యాం గౌడ్, రమణ, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



దత్తాపూర్ నాయకులతో వినయ్‌రెడ్డి

## ఉత్తమ విద్యార్థికి అభినందన



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన విద్యార్థి భార్గవ్‌రెడ్డి ఇటీవల వెలువడిన ఎస్సెస్సీ ఫలితాల్లో 10 జీపీఏ సాధించాడు. గురువారం రూరల్ ఎమ్మెల్యే తన కార్యాలయంలో విద్యార్థిని అభినందించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

## పోటాపోటీగా ప్రచారం



సాలూరలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



సాలూరలో బీఆర్ఎస్ నాయకులు

బోధన్: ఎన్నికల పోలింగ్ మరో మూడు రోజుల గడువు ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీ ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం సాలూర మండల కేంద్రంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి అర్వింద్‌కు మద్దతుగా, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేపట్టారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



కోనాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



నాళేశ్వర్‌లో జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

కమ్మర్‌పల్లి/ నవీపేట/ రుద్రూర్: మోసపూరితమైన హామీలతో రాష్ట్రంలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో విఫలమైందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కమ్మర్‌పల్లి మండలంలోని కోనాసముందర్, అమీర్‌నగర్, నర్సాపూర్, కోనాపూర్ గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోలేదని, అభివృద్ధికి నిధులు తీసుకురాలేదని పేర్కొన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. నవీపేట మండలంలోని నాళేశ్వర్‌లో జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బోధన్ మాజీ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా, ఎంపీ అభ్యర్థి భార్య వినోద, కోడలు దీపికతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. రుద్రూర్‌లో బీఆర్ఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రుద్రూర్‌లో మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి

## బీజేపీ నాయకుల ప్రచారం..



సాలూరలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న ప్రకాశ్‌రెడ్డి

- దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

బోధన్/ పెర్కిట్/ మాక్లూర్: దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మూడో సారి నరేంద్ర మోదీని ప్రధాని చేయాలని, పువ్వు గుర్తుకు ఓటేయాలని కోరారు. సాలూర మండల కేంద్రంలో, తగ్గెల్లి, ఫత్తేపూర్ గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి అర్వింద్‌కు మద్దతుగా గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఆర్మూర్‌తో పాటు ఆలూర్ మండలంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహ రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. మాక్లూర్ మండలంలోని గొట్టుముక్కుల, ధర్మోరా, మాందాపూర్ గ్రామాల్లో బీజేపీ మండల ఇన్‌చార్జి పుప్పాల శివరాజ్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పెర్కిట్‌లో ప్రచారం న్విహిస్తున్న నాయకులు

### ఎంపీ అర్వింద్‌కు ముంబై నాయకుల మద్దతు

మోర్తాడ్: సిట్టింగ్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ను ముంబైలోని జిల్లా వాసులు కలిసి మద్దతు ప్రకటించారు. గురువారం అర్వింద్‌ను ముంబైలోని శ్రీసిద్ధి వినాయక ఆలయం ట్రస్ట్ చైర్మన్ సంగం ఏక్‌నాథ్, ముంబై తెలుగు సభ నాయకుడు దేవేందర్ తోట కలిశారు. ముంబైలో ఉంటున్న జిల్లా వాసులు ఇక్కడున్న తమ కుటుంబాలతో మాట్లాడి బీజేపీకి మద్దతుగా నిలువాలని అభ్యర్థిస్తున్నారని చెప్పారు. తాము కూడా ముంబైతో బంధుత్వం ఉన్న జిల్లా వారిని కలిసి అర్వింద్ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



ఎంపీ అర్వింద్‌తో ముంబై నాయకులు

# పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలి



సాలూరలో బీఎల్‌వోలతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

- అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్

బోధన్: ఎన్నిక సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించాలని అడిషన్ కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం ఈ నెల 13న నిర్వహించే పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో భాగంగా గురువారం సాలూర మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. మండల ఆర్‌ఐ గంగాధర్, బీఎల్‌వోలతో మాట్లాడారు. పట్టణ కేంద్రంలోని విజయమేరి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని, ఈవీఎంల స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు చోటు ఇవ్వకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ గంగాధర్, అధికారులు ఉన్నారు.

## సాహిత్యం చాలా గొప్పది



నిజామాబాద్‌నాగారం: నిజ జీవితంలో సాహిత్య ప్రక్రియ చాలా గొప్పదని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ అన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాహిత్యం వలనే జీవితంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. ప్రభుత్వం సాహిత్యకారులను గౌరవించాలని, ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. సంఘ ప్రధాన కార్యదర్శి వేములశేఖర్, రంజిత్ తదితరులున్నారు.

**సినిమాలు** తెలుగు/హిందీ/ఇంగ్లీష్



**పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 – | మంజుమ్మల్ బాయ్స్ - 01.05, 7.00<br>టిల్లు స్క్వేర్ - 4.00,<br>శబరి (తెలుగు) - 10.15 |
| స్క్రీన్-2 – | ప్రసన్నవదనం (తెలుగు)- 12.40, 6.40, 9.45<br>మంజుమ్మల్ బాయ్స్ - 3.45 |
| స్క్రీన్-3 – | ఆ ఒక్కటీ అడక్కు - 12.30, 3.25, 6.20, 9.15 |
| స్క్రీన్-4 – | బాక్ (తెలుగు)- 12.00, 3.10, 6.20, 9.30 |